మాధవీ ప్రొడక్షన్స్
పాండవ వనవాసము
దర్శకత్వం: K. కామేశ్వరరావు B.A. ✦ నిర్మాత: A.S.R. ఆంజనేయులు

తారాగణం

ఎన్. టి. రామారావు, సావిత్రి, ఎస్. వి. రంగారావు, గుమ్మడి

కాంతారావు, బాలయ్య, హరనాథ్, సత్యనారాయణ, రాజనాల, లింగమూర్తి, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి, ముక్కామల, రమణారెడ్డి, పద్మనాభం, ఎల్. విజయలక్ష్మి, సంధ్య, వాణిశ్రీ, వీణావతి, సవితాదేవి, సరస్వతి, బేబిశశిరేఖ, ధూళిపాళ, ఎ. వి. సుబ్బారావు, మల్లాది, రామరాజు, నారాయణ, కృష్ణమూర్తి, విశ్వనాథం, రమేష్, అల్లు రామలింగయ్య, శీతారాం, మద్దాలి, అశ్వద్ధామ, నారాయణరాజు, రాధాకృష్ణమూర్తి, కోటేశ్వరరావు, కాశీనాథ్.

పహిల్వాన్ కాంతారావు (నెల్లూరు)

అతిథి నటులు : రాజసులోచన - ఋష్యేంద్రమణి - నాగయ్య - అజిత్‌సింగ్

నేపథ్య గాయకులు :

ఘంటసాల. పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది, బాలమురళీకృష్ణ, సుశీల. లీల, జానకి, ఎల్. ఆర్. ఈశ్వరి

నృత్యములు : సరస్వతి-మాలతి-దేవకి-హేమామాలిని (ఢిల్లీ)

నిర్మాణ పర్యవేక్షణ :

పి. గంగాధరరావు

దర్శకత్వం :

కమలాకర కామేశ్వరరావు, B. A.,

నిర్మాత :

ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు

టెక్నీషియన్సు

రచన : సముద్రాల
పాటలు : సముద్రాల, ఆరుద్ర, కొసరాజు
సంగీతం : ఘంటసాల
కళ ; ఎస్. కృష్ణారావు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : సి. నాగేశ్వరరావు
ఆపరేటివ్ కెమెరామన్ : యం. చంద్రశేఖర్
నృత్య దర్శకుడు : పసుమర్తి కృష్ణమూర్తి
కూర్పు : సంజీవి, వీరప్ప, అంకిరెడ్డి
మేకప్ ; పీతాంబరం, నాగేశ్వరరావు, పోతరాజు, వీర్రాజు, భద్రయ్య
దుస్తులు ; నారాయణమూర్తి, అచ్యుతరావు
ఆభరణములు : రాజాబాదర్
సెట్ ప్రోపర్‌టీస్ : సినీక్రాఫ్ట్స
స్టిల్స్ : డి. రాధాకృష్ణమూర్తి (మాతా స్టుడియోస్)
పబ్లిసిటీ ; స్టుడియో కేతా, స్టుడియో రూప్‌కళా, స్టుడియో ఈరంకి
ప్రొడక్షన్ మానేజరు : హరి ప్రసాదరావు
ఆఫీసు మానేజరు : వెంకట్రామయ్య

అసోసియేట్ డైరెక్టరు : జి. కేశవరావు
అసిస్టెంటు డైరెక్టరు : కె. రాఘవేంద్రరావు, బి. ఏ.
స్టంట్సు : సాంబశివరావు
స్పెషల్ ఎఫెక్ట్సు ; మదన్ (ప్రసాద్ స్టుడియోస్)
స్టుడియోస్ : వాహిని-విజయ-మెజస్టిక్

ప్రాసెసింగ్ :

విజయ లాబరేటరీస్

By

ఎస్. ఆర్. రంగనాధన్

సీనిక్ ఎఫెక్ట్సు : ఆర్. జయరామరెడ్డి
సెట్టింగ్సు : కె. శ్రీనివాసన్, టి. నీలకంఠన్
మోల్డింగు : వేలుస్వామి-దొరస్వామి

శబ్దగ్రహణం :

పాటలు : పి. యమ్. మదనగోపాల్
రీరికార్డింగ్ : ఎ. ఆర్. స్వామినాధన్
స్టుడియో ప్రోగ్రామ్సు; ప్రకాశరావు, రామదాసు, సుందరం
ఛీఫ్ ఎలక్ట్రిషియన్ : శంకరనారాయణ

పాండవ వనవాసము

జయప్రదంగా పాండవులు రాజసూయ యాగాన్ని నిర్వర్తించారు. వీడ్కోలు సమయమున శ్రీకృష్ణునకు అభిమన్యుడు ఆరగించమని బాణంతో గుచ్చిన పండు నిస్తాడు, బాణం నుంచి ఆ పండు తీస్తూవుండగా కృష్ణునకు వేలు తెగుతుంది. వెంటనే ద్రౌపది తన చీరె చెంగు చింపి కృష్ణుని వేలునకు కడుతుంది శ్రీకృష్ణుడు ఆమె భక్తికి ముగ్ధుడై "నమ్మినవారి నెన్నడూ దైవం విడువడమ్మా" అని ఆమెకు అభయమిచ్చి ద్వారకకు పయనమై వెళ్ళిపోతాడు.

అక్కడ హస్తినాపురంలో దుర్యోధనుడు రాజసూయంలో వైభవాన్నీ, మయసభలో తనకు జరిగిన భంగపాటునూ తలచుకొని ప్రతీకారం కోసం బుసలు కొడుతూ వుంటాడు. మాయల మారి శకుని "పాండవులను ద్యూత క్రీడ కాహ్వానిస్తే వారి సర్వస్వాన్ని హరించి నీ పాదదాసులను చేస్తానని" రారాజుకు ఉపాయం చెప్తాడు.

దుర్యోధనుడు తండ్రిని ఒప్పించి, విదురుని పంపించి, పాండవుల రప్పించి కపట ద్యూతం ఆరంభిస్తాడు. ద్యూతపు మత్తులో ధర్మరాజు తన తమ్ములనూ, తననూ, ద్రౌపదిని పణంగా ఒడ్డి ఓడిపోతాడు.

దుర్యోధనుని ఆజ్ఞానుసారం దుశ్శాసనుడు పాంచాలిని నిండు కొలువులోనికి ఈడ్చుకొని వస్తాడు. సర్వజన సమక్షంలో ఆ పతివ్రతామతల్లిని అవమానిస్తాడు. ఆ అవమానాలను చూచి సహించలేక, భీమసేనుడు ఘోర సంగ్రామంలో దుర్యోధనుని తొడలు విరుగగొడతానని, దుశ్శాసనుని వక్షస్థలంచీల్చి రక్తం త్రాగుతానని భీషణ ప్రతిజ్ఞలు చేస్తాడు. దానితో దుర్యోధనుడు మరీ రెచ్చిపోయి ద్రౌపదిని వివస్త్రను చేయమని దుశ్శాసనుని ఆజ్ఞాపిస్తాడు.

'ఎవరు నాకు దిక్కు' అని ఆ మహాసాధ్వి ఆక్రోశిస్తున్న సమయంలో దీనబాంధవుడైన శ్రీకృష్ణ పరమాత్మ అఖండ వస్త్రదానం చేసి ఆమెను రక్షిస్తాడు.

ఈ మహాద్భుతంతో ధృతరాష్ట్రునకు తెలివివచ్చి, పశ్చాత్తాప పడి పాండవులు జూదంలో కోల్పోయిన సర్వస్వాన్నీ తిరిగి వారికిచ్చి వేస్తాడు.

కథ అడ్డం తిరిగిందే అని దుర్యోధనుడు విచారిస్తూవుంటే శకుని ధర్మరాజును మళ్ళీ ఉద్రేకపరచి జూదంలో దింపుతాడు. ఈసారి ఎవరు ఓడిపోతే వారు పన్నెండేళ్ళ అరణ్యవాసమూ, ఒక ఏడాది అజ్ఞాతవాసము చేయాలి. నియమ భంగమైతే మరల పన్నెండేళ్ల అరణ్యవాసమూ ఒక ఏడు అజ్ఞాతవాసమూ చేయాలి.

ఈ సారి కూడా ధర్మరాజు ఓడిపోయాడు. విధివంచితులై వైభవము వీడి అన్నమాట కోసం అడవి పాలయారు పాండవులు. హస్తినాపురం నుండి అభిమానంతో వచ్చిన మహాజనానికి అన్నపానాదులు సమకూర్చడం కోసం ధర్మరాజు సూర్యభగవానుని ప్రార్థించి "అక్షయ పాత్ర" సంపాదిస్తాడు. ఏ రోజు కారోజు ద్రౌపది భుజించి శుద్ధిచేసే వరకు అక్షయంగా ప్రసాదిస్తుంది ఆ పాత్ర.

శ్రీకృష్ణుడు ద్వారకనుంచి వచ్చి పాండవులను ఓదారుస్తాడు. పాశుపతాస్త్ర సంపాదనకై అర్జునుణ్ణి తపస్సు చేయమని హిమగిరి ప్రాంతాలకు పంపిస్తాడు. తనతోపాటు సుభద్రాభిమన్యులను ద్వారకకు తీసుకొని వెళ్తూ పాండవులతో వచ్చిన వారందర్నీ తిరిగి హస్తినాపురికి పంపివేస్తాడు.

బ్రహ్మాండమనే కౌరవుల గూఢచారి పాండవులకు తెలియకుండా వారి వెన్నంటి తిరుగుతూ వుంటాడు. బకాసురుని తమ్ముడు కిమ్మీరుడనే రాక్షసుణ్ణి పాండవులపైకి ఉసికొల్పుతాడు, భీమసేనుడు ఆ భయంకర రాక్షసుణ్ణి నుగ్గునుగ్గు చేసి చంపేస్తాడు.

కౌరవుల ప్రోద్బలంతో దూర్వాసమహర్షి శిష్య సమేతంగా పాండవాశ్రమానికి వచ్చి భోజనం పెట్టమని తొందరచేస్తాడు. అప్పటికే అక్షయపాత్ర శుద్ధిచేసి ఉండటం వలన ద్రౌపది దిక్కుతోచక శ్రీకృష్ణుని ప్రార్థిస్తుంది. ఆ జగన్నాటక సూత్రధారి తన మహిమవల్ల వారందరి ఆకలి తీర్చి దుర్వాసమహర్షిని భంగపరుస్తాడు.

పాండవులు వున్న ప్రాంతాలలో కార్చిచ్చు ప్రారంభమై వారి ఆశ్రమానికి నలుమూలలా నిప్పంటుకుంటుంది. ఆ భయంకర అగ్నిజ్వాలల్లోంచి ఘటోత్కచుడు రక్షించి వారిని ఆకాశమార్గాన గంధమాదన పర్వతాలకు చేరుస్తాడు. ద్రౌపదీ భీమసేనులు ఆ పర్వత వనసీమలలో విహరిస్తూ వుండగా గాలివాలున వారి ముందు ఒక సౌగంధిక కమలం పడుతుంది. ద్రౌపది వాటికై మనసుపడగా ఆమె కోరిక తీర్చుటకు భీముడు బయలుదేరి దారిలో హనుమంతుని దర్శనం చేసుకుంటాడు. ఆ మహామహునివలన సౌగంధిక సరస్సు జాడ తెలుసుకొని ఆ సరోవరము చేరుకుంటాడు. అక్కడ యక్షరాక్షసుల మాయలను ఛేదించి, సౌగంధిక కమలాలను సంపాదిస్తాడు.

అర్జునుడు అమరావతినుంచి తిరిగి వస్తాడు. పాండవులందరు ద్వైతవనం చేర్తారు.

పాండవులను పరిహసించడానికి దుర్యోధనాదులు ఘోషయాత్ర పేరిట వారి ఆశ్రమం ప్రక్కనే విడిదిచేసి వారు చేస్తున్న యాగానికి అంతరాయంగా నృత్య వినోదాలు ఏర్పాటు చేస్తారు, అంతటితో తృప్తి నొందక ఆ కుటిల కౌరవులు చిత్రసేనుడనే గంధర్వరాజు కేళీ సరోవరం అతిక్రమించబోయి అతని మాయాజాలంతో పాశబద్ధులౌతారు. కాగల కార్యం గంధర్వులే తీర్చినా ధర్మరాజు భీమార్జునులను పంపి కౌరవులను రక్షిస్తాడు.

అవమానింపబోయి అవమానింప బడినందులకు దుర్యోధనుడు ఖిన్నుడై, విరక్తి చెంది, ప్రాయోపవేశం చేయడానికి సంకల్పిస్తాడు. శకుని తన మాయ మాటలతో శశిరేఖా లక్ష్మణ కుమారుల వివాహం చేస్తే బలరామకృష్ణులు తమ పక్ష మవుతారనీ, అప్పుడు పాండవుల ఆట కట్టించవచ్చుననీ, దుర్యోధనునకు నచ్చచెప్పి ప్రాయోపవేశం విరమింపజేసి హస్తినాపురికి తీసుకు వెళతాడు.

ప్రియ శిష్యుడైన దుర్యోధనునిపైగల అభిమానంతో బలరాముడు శశిరేఖా లక్ష్మణ కుమారుల వివాహానికి అంగీకరిస్తాడు. లగ్నంకూడా నిశ్చయమౌతుంది.

ఈ విషయం పాండవులకు తెలియగానే భీముడు ఉగ్రుడై ఘటోత్కచుని తలచి ఎలా అయినా సరే ఆ వివాహం భగ్నం చేయమని చెప్పి పంపిస్తాడు.

కృష్ణుని సలహాతో ఘటోత్కచుడు మాయా శశిరేఖయై లక్ష్మణకుమారుని పెళ్ళాడటానికి సన్నద్ధుడౌతాడు. లగ్నం సమీపిస్తుంది.

అదే సమయాన సింధు దేశాధీశుడైన సైంధవుడు తన మేనల్లుడైన లక్ష్మణ కుమారుని వివాహానికై ద్వారకకు బయలుదేరి వెళతూ మధ్యలో పాండవాశ్రమంలో ఒంటరిగా ద్రౌపదిని చూచి మోహించి ఆమెను బలాత్కారంగా తన రథం మీద యెక్కించుకుని పారిపోతాడు. భీముడు వానిని వెన్నాడి పట్టుకొని చంపబోగా ధర్మరాజు అడ్డుపడి వాని ప్రాణాలు కాపాడుతాడు.

కానీ, భీమసేనుడా సైంధవునకు తగిన ప్రాయశ్చిత్తం చేయాలని కత్తితో వాని బుర్ర గొరిగి తన కుమారుని ఘటోత్కచుని తలుస్తాడు.

అదే క్షణాన పెండ్లికుమార్తెగా సింగారించుకొని శశిరేఖ రూపంలో వున్న ఘటోత్కచుడు తన తండ్రి పిలుపువిని యేం చేస్తాడు ?

వెంటనే అదృశ్యమై పోతాడా ?

మాయా శశిరేఖా లక్ష్మణ కుమారుల వివాహం ఆగిపోతుందా ?

లక్ష్మణ కుమారుడు అసలు శశిరేఖకే తాళి కట్టబోతాడా ?

కల్యాణ సన్నాహం కదన కోలాహలంగా మారిపోతుందా ?

వనవాస నియమ భంగమయ్యే ప్రమాదం సంభవిస్తుందా ?

పాండవులు తమ మాటమేరకు పన్నెండేళ్ళ వనవాసాన్ని ఎలా నిర్విఘ్నంగా కొనసాగించిందీ-

వెండితెరపై చూచి ఆనందించండి ॥

పాటలు

రచన : సముద్రాల   పాడినది : ఘంటసాల

అన్నదమ్ములలోన అతి ప్రియతముని
నకులిని ధర్మనందనుడు కోల్పోయె
అసమాన శూరుడు అమర సన్నిభుడు
పార్థుడు కురురాజు బందియై పోయె
అమిత బాహుబలుండు అపరాజితుండు
భీమసేనుడుకూడ విజితుడై పోయె
ధర్మావతారుడౌ ధర్మ సూనుండె
తన్నొడ్డి పణముగా తానోడిపోయె -   ఓడిపోయె!

పాడినది : ఘంటసాల

ఉ॥ ధారుణి రాజ్య సంపద మదంబున గోమలి కృష్ణ జూచి రం
భోరు నిజోరు దేశమున నుండగ బిల్చిన యిద్దురాత్ము । దు
ర్వార మదీయ బాహుపరివర్తిత చండ గదాభి ఘాత భ
గ్నోరు తరోరు జేయుదు సుయోధను నుగ్ర రణాంతరంబునన్.

మ॥ కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవు లనేకుల్ చూచుచుండన్ మదో
ద్ధురుడై ద్రౌపది నిట్లు సేసిన ఖలున్ । దుశ్శాసనున్ లోకభీ
కర లీలన్ వధియించి తద్విపుల వక్షశ్శైల రక్తౌఘ ని
ర్ఝర ముర్వీపతి చూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిన్।

రచన ; సముద్రాల   పాడినది : మాధవపెద్ది సత్యం

శా॥ కౌరుం గూతలు కూయబోకు మికనో గర్వాంధ సర్వస్వమున్
చూరం బుచ్చినవారు చూపునది వాకూౌరత్వమే ఇప్పుడే
ఈ రాజేంద్రులు వృద్ధ బాంధవులముందే నేను నీ కర్వస
త్కారంబున్ పొవరింతు నీ భుజబలౌద్ధత్యమ్ము చూపించుమా ?

రచన : సముద్రాల   పాడినది : పి. లీల

కృష్ణా ! కృష్ణా ! కృష్ణా !
దేవా ! దీన బాంధవా ! అసహాయు రాలరా ! కావరా దేవా !
కాలుని అయినా కదనములోనా
గెలువజాలిన నా పతులూ
ధర్మబంధము త్రెంచగలేక మిన్న కుండేరు స్వామీ
నిన్నే మదిలో నమ్ముకొనేరా
నీవే నా దిక్కు రారా॥
మకరిపాలై శరణమువేడిన కరిని కాపాడినావే
హిరణ్య కశిపు తామసమణచి ప్రహ్లాదు రక్షించినావే
కుమతులు చేసే ఘోరము నాపి కులసతి కాపాడలేవా
గోవిందా !
గోపీ జనప్రియా !
శరణాగత రక్షకా !
పాహిమాం పాహి ! పాహి కృష్ణా !

రచన : సముద్రాల పాడినది : ఘంటసాల

సాకీ ; న్యాయానికే పరాజయమా। వంచనకే ధర్మము తలవంచెనా।
విధి వంచితులై విభవము వీడీ
అన్న మాటకోసం - అయ్యో
అడవి పాలయేరా
నీ మది రగిలే కోపానలమూ
ఈ మహినంత దహియించేనని
మోమునుదాచేవ ధర్మరాజా।
సభలో చేసిన శపధముదీరా
సాపుల ననిలో త్రుంచెదనేనని
బాహువు లూచేవ భీమ సేనా।
అలములోన కౌరవ సేనా
అమ్ములవానా ముంచెదనేనని
ఇసుమును చల్లేవ సవ్యసాచీ
ఏ యుగమందూ - ఏ యిల్లాలూ
ఎరుగదు తల్లీ ఈ అవమానం
నీ పతిసేవయే నీకు రక్ష।

పాడినది : బాలమురళీకృష్ణ

శ్లో॥ శ్రీ విష్ణుం జగతాం నాధం।
జ్ఞాన విజ్ఞాన మోక్షదం॥
మహాపాప హారం దేవం।
తం సూర్యం ప్రణమామ్యహం॥

అరుణ్యాయ శరణ్యాయ
కరుణారస సింధవే।
అసమాన బలాయ
ఆర్తరక్షణాయ నమో నమః॥

రచన : సముద్రాల పాడినది : లీల అండ్ ఎల్. ఆర్. ఈశ్వరి

ఇద్దరు ; మహినేలే మహారాజు నీవే
మనసేలే నెరజాణనేనే
ప్రియభామల సరసలీలల
ప్రేమమీర ఏలుకోరా రాజా
మహినేలే మహారాజు నీవే
1 నర్తకి: అంద చందాలలోన
2 నర్తకి: నలరాజు
1 నర్తకి: మధుమందహాసాలలోనా
2 నర్తకి: నెలరాజు
అందచందాలలోనా
1 నర్తకి: నలరాజు
2 నర్తకి: మధుమందహాసాలలోనా
1 నర్తకి: నెలరాజు
ఇద్దరు : తనువూనినా తరుగ మానినా
సరిరారు నీకు రాజ రాజా ॥మహినేలే॥

1 నర్తకి : చతురహాస్యాలలో ఓ ఓ
2 నర్తకి : లలితలాస్యాలలో ఆ ఆ ఆ
1 నర్తకి : రసికవిద్యారహస్యాలలో
2 నర్తకి : అనురాగపారవశ్యాలలో
ఇద్దరు : మాసరిరామని రంభామేనకలే
అమరసీమ చేరినారురా రాజా
హ హ హ ॥మహినేలే॥

పాడినది ; సుశీల

శ్లో॥ శ్రీకృష్ణా! కమలానాథా :
వాసుదేవా! సనాతనా
గోవిందా పుండరీకాక్షా?
రక్షమాం కరుణానిధే!

రచన : సముద్రాల పాడినది : సుశీల

గీ॥ ధర్మపరుడైన పతిని శోధనము చేయ
వచ్చె శాపాయుధుండు దూర్వాసమౌని
ఏ విధి ముగింపజేతువో ఈ పరీక్ష
భక్త రంక్షాణశీల గోపాలదేవా॥

రచన : సముద్రాల పాడినది : సుశీల అండ్ ఘంటసాల

ద్రౌపది : హిమగిరి సొగసులూ మురిపించునూ మనసులూ
హిమగిరి సొగసులూ
1 వ : (వచనం) ఊ! ఆపావేం పాడు?

ద్రౌపది : హిమగిరి సొగసులూ మురిపించునూ మనసులూ
హిమగిరి సొగసులూ మురిపించునూ మనసులూ
చిగురించునేవో ఏవో ఊహలు ॥హిమగిరి॥
యోగులైనా మహాభోగులైనా మనసుపడే మనోజ్ఞసీమ
భీమ : (రాగం) ఆ ఆ ఆ :
ద్రౌపది : యోగులైనా మహాభోగులైనా మనసుపడే మనోజ్ఞసీమ
భీమ ; సురవరులూ సరాగాల చెలులా
ద్రౌపది : (రాగం) ఆ ఆ ఆ
భీమ : సురవరులూ సరాగాల చెలులా కలసే సొలసే
అనురాగసీమా
ద్రౌపది : హిమగిరి సొగసులూ మురిపించునూ మనసులూ
ఈ గిరినే ఉమాదేవి హరునీ సేవించీ తరించెనేమొ!
భీమ : (రాగం) ఆ ఆ ఆ!
ద్రౌపది : ఈ గిరినే ఉమాదేవి హరుని సేవించి తరించెనేమో!
భీమ : సుమశరుడూ రతీదేవి చేరి
ద్రౌపది : (రాగం) ఆ ఆ ఆ!
భీమ : సుమశరుడూ రతీదేవి చేరి కేళీ తేలి లాలించెలేమా!
ద్రౌపది : హిమగిరి సొగసులూ మురిపించుసూ మనసులూ

పాడినది : ఘంటసాల

శ్లో॥ మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్టం
వాతాత్మజం వానర యూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసావమామి॥

శ్లో॥ భజే రమ్య రంభవనీ నిత్యవాసం
భజే బాల భాను ప్రభా చారుభావం
భజే చంద్రికా కుంద మందార హాసం
భజే సంతతం రామ భూపాల దాసం॥

దండకము

జయ। జయ। మహా సత్వబాహా। మహా వజ్రదేహా।
పరీభూత సూర్యా। కృతామర్త్య కార్యా।
మహావీర, హంవీర, హేమాద్రి ధీరా।
ధరాజాత శ్రీరామ, సౌమిత్రి సంవేష్టి తాత్మా। మహాత్మా।
నమో వాయుపుత్రా। నమో సచ్ఛరిత్రా।
నమో జానకీ ప్రాణదాతా। భవిష్యద్విధాతా।
హనుమంతా। కారుణ్యవంతా। ప్రశాంతా।
నమస్తే। నమస్తే। నమః

శ్లో॥ శ్రీరామచంద్ర శ్రిత పారిజాతం
సలక్ష్మణం భూమి సుతా సమేతం
లోకాభిరామం రఘువంశ శోమం
రాజాధిరాజం శిరసానమామి

రచన; సముద్రాల పాడినది : ఎస్. జానకి

యక్షిణి ; ఓ వన్నెకాడ ఊ
ఓ వన్నెకాడ నిన్ను చూచి నా మేను పులికించెరా ఓ వీరా
వన్నెలి కులికించరా ॥ఓ వన్నెకాడ॥
మరులు పెంచె మంచి గంధం
మల్లె పూపాన్పు వేసేనోయి
నీ దయగోరి నిలచేనోయి ॥ఓ వన్నెకాడ॥

* * * *

ఉరుకుల పరుగుల దొర
మగసిరి కిది తగదురా
ఉరుకుల పరుగుల దొరా నీ మగసిరి కిది తగదురా
ఉరుకుల పరుగుల దొరా
చూడరా యిటు చూడరా
సరి ఈడుజోడు వన్నెలాడినేరా : ఓయ్
వలపులు గొలిపే బింకాల
కళల తనిపే పొంకాల
వదలి పోబోకురా ॥ఉరుకుల॥

* * * *

తాళలేరా మదనా। మదనా మదనా మదనా
నే తాళలేరా మదనా మదనా మదనా మదనా
నే తాళలేరా మదనా
విరుల శరాల వేగితి చాల విరహ మోర్వజాల
ఇలలో లేని అమర సుఖాల
తేలజేతు ఎదను గదియర
తాళలేర మదనా। మదనా మదనా మదనా
నే తాళ నే తాళ ఇక తాళలేరా మదనా॥

రచన : సముద్రాల   పాడినది : ఘంటసాల అండ్ సుశీల

అభి : రాగాలు మేళవింప
శశి : ఆహా !
అభి : హృదయాలు పరవశింప
శశి : ఓహో !
అభి : ఆడేము మధురసీమ
తనివేము అమర ప్రేమ
శశి : రాగాలు మేళవింప
అభి : ఆహా !
శశి : హృదయాలు పరవశింప
అభి ; ఓహో !
శశి : ఆడేము మధురసీమ
తనివేము అమరప్రేమ
మురిపించు మల్లె సరమౌచు నీదు
ఉరమందు విరిసిపోయెనా
అభి : విరితేనె లాను మధుపమ్మువోలె నేమేను మరచిపోయెనా

శశి : ॥రాగాలు॥   ॥రాగాలు॥

అభి : ఆనంద మొలుక నా డెందమందు
నిను దాచుకొందునో బాలా
శశి ; నా కన్నుదోయి నీ రూపె నిలిపె
పూజించుకొందు బావా   ॥రాగాలు॥

రచన : కొసరాజు   పాడినది : ఘంటసాల, ఎల్. ఆర్. ఈశ్వరి

గోపాల : మొగిలిరేకుల సిగదాన   బృందం
మురుడీ గొలుసుల చినదానా
రావే సిలక ఏమే ఈ అలక
బృందం ; చిలిపి చూపుల చిన్నోడా చెవులా పోగుల పిల్లోడా
బాబూ నీ గోలా నా వూసూ నీకేలా
(మంత్రములు)
గోపాల : కొసరి కొసరి రమ్మంటేనూ ఇసురుకుంటు అటువురికేవూ
బృందం : ఓయ్ ! ఇసురుకుంటు అటు ఉరికేవూ !
గోపిక : ఏటినీళ్ళ కెడుతుంటే పైట పట్టుకొని గుంజావూ
బృందం ; పైట పట్టుకొని గుంజావూ !
గోపాల : సరసానికి చేశానే
గోపిక : ఓ
గోపాల : వరసలాడి మురిశానే
గోపిక ? ఊ
నలుగురిలోనా కొంటెతనాన నవ్వులపాలూ చేశావూ
బృందం : చిలిపీ చూపుల చిన్నోడా
చెవుల పోగుల పిల్లోడా
చాలు నీ గోల నా వూసూ నీకేలా
[మంత్రములు]
గోపాల : బుద్ధి తెలిసేనే వయ్యారీ
ముద్దు తీర్చవే ఒకసారి
బృందం : ఒయ్ ! ముద్దు తీర్చవే ఒకసారి

గోపిక : వగలమారి మొనగాడా హేయ్
వదలకోయి యిక దా నీడ
బృందం : వదలకోయి యిక నా నీడ
గోపాల : ఇదర మొక ఎైతేను
గోపిక : ఎద్దమే లేకుంటేను
ఇద్దరు : అలకలు తీరా, పులకలు మీరా
కమ్మగ కాలం గడిచేనూ
గోపికల బృందం : చిలిపీ చూపుల చిన్నోడా
గోపాలకుల బృందం : మొగిలీ రేకుల సిగదానా
గోపికల బృందం : హా హా హా
గోపాల : ఒయ్య యహూలిరియకుయ్యా! కుయ్యా! కుయ్యా! ఔరే!

[మంత్రములు]

పాడినవారు: మాధవపెద్ది

ఉ॥ మాయలమారిపై మేయిలు మాటునదాగి వృథాట్టహాసముల్
చేయకు నీ ప్రగల్భములు చేతలలో కనుపింప జాలినన్
ఆయుధమున్ ధరించి సమరావని నన్నెదిరింప రమ్ము వ
జ్రాయుధు డడ్డ నీ మదము నార్చెద కూల్చెద గర్వమోహితా.

పాడినది : ఘంటసాల

ఉ॥ మాయలతో జనించి మటుమాయలు వృత్తిగనెంచు నీవు అహో
మాయల నిందసేతువె అమాయకులైన వృథాకుమారులన్
మాయలుపన్ని నాడు అవమానము చేయగ లేదె ఆ గతిన్
మాయలతోనె నీ దురభిమానము మాపెదనో సుయోధనా

రచన : సముద్రాల పాడినది : ఘంటసాల అండ్ సుశీల

అభి : నా చందమామ నీవె భామ
తారలే అన నీ నీడనే నా ప్రేమసీమ
నీ నీడనే నా ప్రేమ సీమ
శశి : (రాగం) ఆ ఆ ఆ। అభి: ॥నా చందమామ॥
అభి ; నీ కంఠ వీణా రాగాలుతీయ
నీ కన్ను దోయ మోహాలు పూయ
శశి : (రాగం) ఆ ఆ ఆ।
అభి : నీ కంఠ నీణ రాగాలు తీయ
నీ కన్ను దోయి మోహాలు పూయ
నీ పాద మంజీరాతా నా ప్రేమ మ్రోయ
నటియించరావే మెరవు తీవ - హాయిగా ॥నా చందమామ॥
ఎలకోయిల గొంతుమూయ ఎలుగెత్తిపాడవే
శశి : (రాగం) ఆ ఆ ఆ ....
అభి : వనమయూరి పరువుమాయ వలపు నాట్యమాడవే
అడుగడుగున లయలు గులికి
హొయలు చిలికి ఏలవే
ప్రేమ మధుర శిల్పి చిత్రరేఖా శశిరేఖా।

రచన : ఆరుద్ర పాడినది : సుశీల అండ్ పద్మనాభం

మాయశశి ; బావా బావా పన్నీరు
బావకు మరదలు బంగారు
బాజాలు మోగండె బాకాలు ఊదండె
ఎందుకు కంగారు

లక్ష్మణకుమార్ : అయ్యో! అబ్బ! అమ్మ!

మాయశశి : చిలిపిచేష్టలతో వలపె కోరునట
ముద్దూ తీర్చమని సద్దు చేయునట
మరులుకొనే బాల తను మనసుపడే వేళ
ఉలికిపడి ఉలికిపడి ఉక్కిరి బిక్కిరి అవుతాడంట
ఓ బావా! బావా!

లక్ష్మణకుమార్ : మరదలా!

మాయశశి : బావా బావా పన్నీరు బావకు మరదలు బంగారు
పరుగులు తీసే ఉరకలు వేసే బావను ఆపేరు
సుందరాంగుడట గ్రంధసాంగుడట
ఏడు మల్లియల ఎత్తు తూగునట
కలికి కొనగోట ఆ చెంప ఇలామీట
అబలవలె అదిరిపడి లబో దిబో అంటాడంట!
ఓ బావా

లక్ష్మణకుమార్ : మరదలా!

మాయశశి : బావా బావా పన్నీరు బావకు మరదలు బంగారు
వలపులలోనా జలకములాడ బావను తిప్పేరు
వలపులలోన జలకములాడ బావను ముంచేరు

రచన : సముద్రాల   పాడినది : పి. బి. శ్రీనివాస్

ఉ॥ ఓ కమలాననా వికసితోత్పల లోచన నీలవేణి ఓ
కోకిలవాణి దీనులగు కుంతి కుమారుల పొందికన్న చీ
కాకులు చాలునింక సరికాంతల కందని భోగభాగ్యముల్
చేకురజేతు నన్ బతిగ జేకొని, యేలవె కౌగిలీయవే.

రచన ; సముద్రాల   పాడినది ; పి. లీల

ఉ॥ శాతనఖాగ్రఖండిత లసన్మద కుంజర కుంభము క్రమ
క్రాతత శైలకందర గుహాంతర సుప్తమృగేంద్ర కేసర
వ్రాతము పట్టి ఊతునని రంకెలు వేయగబోకు క్రోధని
ఘ్రాత మహోగ్రు భీమునెదురన్ నశియింతువు నీవు సైంధవా

రచన : సముద్రాల   పాడినది : మాధవపెద్ది, ఘంటసాల

దుర్యో సీ॥ ఏకచక్రపురాన యెగ్గు సిగ్గులుమాని
తిరిపమెత్తిననాడె తెల్లమాయె

భీమ : తిరుపమెత్తుటెగాదు తిగిచి జరాసంధు
మట్టిజేసిన జగజెట్టినేను

దుర్యో : మాధవు మాయతో మగధేశు కూల్చిన
జయమెంచి బబ్బలు చఱచుకోకు


భీమ : గంధర్వపతి పాశబంధమ్ము విప్పి నీ
పరువు గాచినమాట మరచినావె

దుర్యో : హా! మరతునే కులసతి నవమానపరుప
మౌన మూనిన నాటి నీ మగతనంబు

భీమ : ఆ! ధర్మనిరతి నశక్తిగా తలచునీదు
కనుల పొరలు మాపెదను ఈ క్షణమె తులువ

'కమలేంద్ర', విజయవాడ.

★


MADHAVEE